క్లుప్తంగా

గంజాయి రవాణాపై సమాచారం ఇవ్వాలి



మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్

గోదావరిఖని: చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై, గంజాయి రవాణాపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ కోరారు. స్థానిక రాంనగర్, సీతానగర్, మల్లికార్జున్‌నగర్, కృష్ణ, లెనిన్‌నగర్‌లో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. 80మంది సిబ్బందిని 8టీంలుగా ఏర్పాటు చేసి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇళ్లలో సోదా చేసి అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానా విధించారు. అనంతరం వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డితో కలిసి మాట్లాడారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వద్దొన్నారు. సీఐ రవీందర్, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్సై రమేశ్, భూమేశ్, అనూష, నవీన్, రాజేశ్ పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం



నగదు అందజేస్తున్న ఎస్సై ప్రసాద్

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఖాదీర్ కుమార్తె వైద్యం కోసం హెల్పింగ్‌హ్యాండ్స్ టీం సభ్యులు సేకరించిన రూ. 61వేలు కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. హెల్పింగ్‌హ్యాండ్ అధ్యక్షుడు నారగోని సతీశ్‌గౌడ్, మల్యాల విజయ్, గీసగోని శ్రీనివాస్, చారి, జావీద్, జాకీర్, నరేశ్‌గౌడ్, ప్రశాంత్, సాయి, ఈశ్వర్, సద్దాం, సంతోష్, సాబీర్ పాల్గొన్నారు.

చంద్రయ్య అకాల మరణం తీరనిలోటు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆరెపల్లి చంద్రయ్య అకాల మరణం కార్మికులకు తీరని లోటని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో శనివారం చంద్రయ్య సంతాప సభ నిర్వహించారు. సంతాప సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు బొంకూరి సాగర్, సురేశ్, చింతల మరియ, రాజయ్య, సతీశ్, శంకర్, కొమురయ్య, అంజయ్య, శ్రీనివాస్, లక్ష్మి, నర్సమ్మ, లలిత, సుశీల, పోచమ్మ ఉన్నారు.

గాయత్రి విద్యానికేతన్‌లో శ్రీకృష్ణ జయంతి



వివిధ వేషధారణలో చిన్నారులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం వైష్ణవానం శ్రీకృష్ణ జయంతి ఘనంగా జరుపుకున్నారు. పలు పూజలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపిక వేషధారణలతో అలరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీదేవి, ప్రిన్సిపాల్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'నగరం' టీజర్ ఆవిష్కరణ

గోదావరిఖనిటౌన్: డ్రగ్స్ వాడకంతో కలిగే దుష్పరిణామాలపై నేచర్ ఫిలిమ్స్‌లో డైరెక్టర్ మహేశ్ గొట్టె నిర్మించిన నగరం(తస్మాత్ జాగ్రత్త) షార్ట్ ఫిలిం టీజర్‌ను శనివారం గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్‌గౌడ్ ఆవిష్కరించారు. సందేశాత్మక చిత్రాలు నిర్మిస్తున్నందుకు మహేశ్‌ను అభినందించి ఏసీపీ సన్మానించారు. కళాకారులు డాక్టర్ శరత్‌బాబు, వేముల అశోక్, ఓంకార్, రమేశ్, రాజబాబు, కరుణాకర్ పాల్గొన్నారు.

స్ట్రక్చరల్ సమావేశం బహిష్కరణ

రామగిరి: కార్మికులకు ఇచ్చిన హామీలను పరిష్కరించడంలో యాజమాన్యం నాన్చివేత ధోరణి, సింగరేణి యాజమాన్యం మొండి వైఖరితో స్ట్రక్చరల్ సమావేశాన్ని ఏఐటీయూసీ బహిష్కరించినట్లు డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు తెలిపారు. సెంటినరికాలనీ కె.ఎల్.మహేంద్రభవన్‌లో ఆర్జీ–3 బ్రాంచ్ సెక్రటరీ ఎం.రాంచంద్రారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిలో మూడుసార్లు నిర్వహించిన సమావేశాల్లో అంగీకరించిన అంశాలపై యాజమాన్యం ఇప్పటివరకు సర్క్యులర్ జారీ చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతికిరణ్, డిటి రావు, మల్లేశ్, రంజిత్, గంధం శీను తదితరులు పాల్గొన్నారు.

వన్నె తగ్గిన కూడలి



పట్టణంలోని సుభాష్ కూడలి

పెద్దపల్లిరూరల్: జిల్లాగా అవతరించిన పెద్దపల్లి పట్టణానికి వన్నె తెచ్చేలా పట్టణంలోని సుభాష్ కూడలి వద్ద లక్షల రూపాయల ప్రజాధనంతో సుందరమైన ఆకృతులతో నిర్మించిన ఫౌంటెయిన్ నిరుపయోగంగా మారింది. ప్రధాన కూడళ్లను సుందరీకరించాలని జిల్లా తొలి కలెక్టర్ అలుగు వర్షిణి అప్పుడు ఆరు కూడళ్లను ఎంపిక చేశారు. అందులో సుభాష్ విగ్రహం వద్ద గల కూడలిని సుందరీకరించారు. సెలవుదినాలు, రాత్రి సమయాల్లో ఈ ఫౌంటెయిన్ వద్ద యువత, పిల్లాపాపలతో వచ్చిన కుటుంబీకులు సెల్ఫీలు దిగి మురిసిపోయారు. కానీ మున్సిపాలకులు పట్టించుకోకపోవడంతో ఈ సుందరీకరణ కనుమరుగవుతోంది. చుట్టూ చిరువ్యాపారులు చేరి ఈ సుందరీకరణ ప్రాంతాన్ని చిందరవందర చేస్తున్నారు. పట్టణానికి శోభ తెచ్చేలా సుందరమైన ఆకృతి, వాటర్ ఫౌంటెయిన్ నిర్మాణానికి వెచ్చించిన నిధులు వృథా అవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టిసారించి వీటిని వినియోగంలోకి తేవడంతో పాటు పట్టణాన్ని జిల్లా కేంద్ర హోదాకు తగ్గట్టుగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లే దారి వెంట ఉన్న డ్రైనేజీ పూడికతో నిండిపోయింది. ఇటీవల పంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు. అయితే తాగునీరు సరఫరా చేయడానికి డ్రైనేజీ వెంట ఉన్న సీసీరోడ్డును కొంత వరకు తొలగించి పైపులైన్ ఏర్పాటు చేసే క్రమంలో డ్రైనేజీ పూడికతో నిండిపోయింది. ఇప్పటివరకు సీసీరోడ్డుకు మరమ్మతు చేయకపోవడంతో పూడికతో నిండిపోయిందని, వెంటనే మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సొంతింటిపైనే మక్కువ చూపారు



యైటింక్లయిన్‌కాలనీ: ఓటింగ్ లెక్కించి వివరాలు వెల్లడిస్తున్న నాయకులు

గోదావరిఖని: సీఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా గనులపై నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్‌లో కార్మికులు సొంతింటిపైనే మక్కువ చూపారని యూనియన్ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణివ్యాప్తంగా 11, 12 తేదీల్లో కార్మికుల సొంతిల్లు అమలుపై నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ అభిప్రాయసేకరణ ఫలితాలను ఆయన విడుదల చేశారు. బ్యాలెట్ ఓటింగ్‌లో 22,068 మంది కార్మికులు పాల్గొంటే, సొంతిల్లే కావాలని 21,836 మంది కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. కార్మికుల అభిప్రాయాన్ని సింగరేణి యాజమాన్యం గౌరవించాలన్నారు. సమావేశంలో నాయకులు భిక్షపతి, ఆరెపల్లి రాజమౌళి, శ్రీనివాస్, మహేశ్, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సొంతింటి పథకం వైపు కార్మికులు

యైటింక్లయిన్‌కాలనీ: సొంతింటి పథకంపై అభిప్రాయ సేకరణలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్జీ–2 ఏరియా పరిధిలోని అన్ని బొగ్గుగనులు, ఓసీపీలపై నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్‌లో 98శాతం మంది సింగరేణి కార్మికులు సొంతింటి పథకం కావాలని ఓటు వేశారని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. యైటింక్లయిన్‌కాలనీ సీఐటీయూ కార్యాలయంలో ఏడు బ్యాలెట్ బాక్స్‌లోని ఓట్లను శనివారం లెక్కించారు. సింగరేణి యాజమాన్యం స్పందించి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని కోరారు. సీఐటీయూ ఆర్జీ–2 బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్‌కుమార్, అధ్యక్షుడు వినయ్, వైస్ ప్రెసిడెంట్ వెంకన్న, విజయ్‌కుమార్‌రెడ్డి, సంపత్‌కుమార్, రాంప్రసాద్, భూమయ్య, రాజయ్య, లక్ష్మారెడ్డి, శ్రీధర్, సారంగం, శ్రావణ్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు మరిచారు



మాట్లాడుతున్న ఐలి శ్రీనివాస్

గోదావరిఖని: సింగరేణిలో గెలిచిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీలు మరిచాయని టీబీజీకేఎస్ ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ ఆరోపించారు. వకీల్‌పల్లిగనిపై శనివారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ 47 హామీలు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ 36హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. నాయకులు హరిప్రసాద్, రవితేజ, కాసిం, వెంకటస్వామి, సురేందర్, రాజారాం, రాములు, రాజు, శ్రీనివాస్, రామ్‌చరణ్, రంజిత్, రమేశ్, వినోద్, నగేష్, గంగాధర్ పాల్గొన్నారు.

వేలంలో పాల్గొనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



గోదావరిఖని: మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: బొగ్గుగనుల వేలంలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ఎజెండాతో ఇంతకాలం పబ్బం గడిపిన కార్మిక సంఘాలు కార్మికులకు, సంస్థకు నష్టం కలిగించాయని విమర్శించారు. వేలంలో పాల్గొంటేనే కార్మికుల శ్రేయస్సు, సంస్థ మనుగడ కొనసాగుతుందన్నారు. నాయకులు సారంగపాణి, సతీశ్, నర్సింహులు, కోటయ్య, సాంబయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వేలంలో పాల్గొని గనులు దక్కించుకోవాలి

రామగిరి: బొగ్గుగనుల వేలంలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొంటుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రకటించిన నిర్ణయాన్ని బీఎంఎస్ స్వాగతిస్తుందని డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్‌రావు అన్నారు. బీఎంఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో సింగరేణి యాజమాన్యం వేలంలో పాల్గొని గనులు దక్కించుకోవాలన్నారు. ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు అరుకాల ప్రసాద్ గౌడ్, కేంద్ర ప్రధాన కార్యదర్శి మాదాసి రవీందర్, బ్రాంచ్ కార్యదర్శి రౌత్ రమేశ్ పాల్గొన్నారు.

ఆలయంలో పారాయణం



మంథని: స్థానిక శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో శనివారం మహిళా భక్తులు సౌందర్య లహరి పారాయణం గావించారు. ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ, అర్చకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని జవహర్‌నగర్‌లో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబాలకు శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీశ్, రమేశ్, కొండ రమేశ్, అన్వర్ పాల్గొన్నారు.

అల్ట్రాటెక్ సిమెంట్‌లో ప్రథమ చికిత్స ట్రేడ్ టెస్ట్

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో మైన్స్ సేఫ్టీవీక్ అండ్ ప్రొడక్టివిటీ అసోషియేషన్–2025లో భాగంగా డీజీఎంఎస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స ట్రేడ్ టెస్టు పోటీల ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 8సిమెంట్ ప్లాంట్లకు చెందిన 45మంది ఈ ట్రేడ్ టెస్టులో పాల్గొన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో గోల్డెన్ అవర్‌లో ప్రథమ చికిత్స ఎంత ముఖ్యమనేది వివరించారు. ప్లాంట్ హెడ్ శ్రీనివాసరెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ పార్థసారథి, కంపెనీలోని వివిధ విభాగాల అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు అందజేత

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని క్రీడాకారులకు జీఎం వెంకటయ్య శనివారం క్రీడా దుస్తులు అందజేశారు.

సింగరేణి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న గౌతం శంకరయ్య

రామగిరి: సింగరేణి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుంటే దశల వారీగా ఆందోళనలు చేపడతామని సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌతం శంకరయ్య అన్నారు. మండలంలోని సెంటినరీకాలనీలోని రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీస పెన్షన్ రూ.15వేలకు పెంచుతూ ఏటా 3ఏళ్లకు ఒకసారి రివైజ్ చేయాలని కోరారు. ఆల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న కోల్‌కతాలో నిర్వహించే ధర్నాకు మద్దతుగా సింగరేణిలో అన్ని ఏరియాలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రిటైర్డ్ కార్మికులు నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య, జవహర్, నాయకులు కొలిపాక సత్తయ్య, శేషగిరి, సలీం, సంపత్, తాటి శంకరయ్య, తీగల భూమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• నానో యూరియాతో అధిక దిగుబడి

ఎలిగేడు: రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా యూరియా వాడుకోవాలని ఏవో ఉమాపతి సూచించారు. ఎలిగేడు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ర్యాకల్‌దేవుపల్లిలో శనివారం 270మంది రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. నానో యూరియా ప్లస్ వాడితే అధిక దిగుబడి సాధించవచ్చని రైతులు నానో యూరియాపై దృష్టి సారించాలని కోరారు. ఎలిగేడు విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, సీఈవో విక్రమ్, ఏఈవోలు గణేశ్, సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

• ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో విజయవంతం చేయాలి

సుల్తానాబాద్: ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫొటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో విజయవంతం చేయాలని ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో శనివారం మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీశ్, మండల అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శశివర్ధన్, కోశాధికారి హరీశ్, జిల్లా నాయకులు రమేశ్, యెల్లరాజు, సంపత్, రాజేశ్, వినోద్, చింటు, శ్రీనివాస్, సాయి, అశోక్ పాల్గొన్నారు.

• పోస్టర్ ఆవిష్కరణ

ఎలిగేడు: హైదరాబాద్‌లో 20న జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను శనివారం ఫొటో, వీడియోగ్రాఫర్లు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీశ్, మండల అధ్యక్షుడు ముంజంపల్లి శ్రావణ్, ఉపాధ్యక్షుడు వాకిటి సంతోష్‌కుమార్, కోశాధికారి కొంక శ్రీనివాస్, ఫొటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

ముత్తారంలో..

ముత్తారం: ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్లను మండల వీడియో, ఫొటోగ్రాఫర్లు ఆవిష్కరించారు. వీడియో, ఫొటోగ్రాఫర్ల జిల్లా అధ్యక్షుడు విజయ్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీశ్, మండల వ్యవస్థాపక అధ్యక్షుడు అనుము వీరాస్వామి, మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్, సముద్రాల రాజేందర్, గూట్ల తిరుపతి, శంకర్, రాజు, క్రాంతి, ప్రశాంత్ ఉన్నారు.

• సాధన డిగ్రీ కళాశాలకు బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేటాయింపు

ధర్మారం: మండల కేంద్రంలోని సాధన డిగ్రీ కళాశాలకు ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను కేటాయించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎంబడి తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కోర్సులో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఈ నెల 26 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

• ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

ఓదెల: ఓదెల గ్రామంలో ఎస్‌బీఐ బ్యాంకు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. ఓదెల మండలంలో రూ.200కోట్లతో ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేపట్టారని నాయకులు గుర్తు చేశారు.

• సింగరేణి కార్మికుడికి తీవ్రగాయాలు

ఓదెల: మండలంలోని కనగర్తికి చెందిన రాదండి మొండయ్య అనే సింగరేణి కార్మికుడికి భూపాలపల్లి కేటీకే 6 ఇంక్లయిన్ మైన్‌లో శనివారం టాప్ రూఫ్‌బోల్ట్ కూలడంతో తీవ్రగాయాలయ్యాయి. కేటీకే 6లో 15 లెవల్ వన్‌సిమ్‌లో విధులు నిర్వహిస్తున్న మొండయ్యపై ఒక్కసారిగా ఆరు ఫీట్ల బండ పడడంతో ఎడమకాలు పూర్తిగా విరిగిపోవడంతో పాటు మోకాలు తొంటి విరిగింది. అధికారులు అతడిని సింగరేణి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

• చదరంగం క్రీడాకారునికి సన్మానం

ఎలిగేడు: విజయవాడలో గత నెలలో నిర్వహించిన అంతర్జాతీయ రేటింగ్ చదరంగం టోర్నమెంట్‌లో మండలంలోని సుల్తాన్‌పూర్‌కు చెందిన అక్కినపల్లి విశ్వత్‌రామ్ రేటింగ్ సాధించాడు. కాగా శనివారం హైకోర్టు అడ్వకేట్, మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్, రిటైర్డ్ ఎంఈవో మాడూరి లచ్చయ్య ఆయనను సన్మానించారు. భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు, ఎలిగేడు జెడ్పీహెచ్‌ఎస్ పేరెంట్స్ కమిటీ మాజీ అధ్యక్షుడు తిరుపతిగౌడ్, కొమురవెల్లి, వేణుగోపాల్, సతీశ్‌బాబు, పురుషోత్తం, అజయ్ పాల్గొన్నారు.

• ఫొటోగ్రాఫర్లకు సన్మానం

ఎలిగేడు: నూతనంగా ఎన్నికైన ఫొటో, వీడియోగ్రాఫర్ల మండల కార్యవర్గాన్ని శనివారం మాజీ వైస్‌ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్ మండల కేంద్రంలో సన్మానించారు. సంఘం మండల అధ్యక్షుడు ముంజంపల్లి శ్రావణ్, ఉపాధ్యక్షుడు ముంజంపల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్, ఫొటో, వీడియోగ్రాఫర్లు కట్ల తిరుపతి, మల్లేశం, రాజశేఖర్, గణేశ్, రాజు, శ్రీధర్, పవన్, శివ, తిరుపతి, విజయ్‌కుమార్, సాగర్, వెంకటేశ్, కొమురయ్య, లింగమూర్తి, మహేశ్, సతీశ్, రమేశ్, శ్రావణ్, రాము, వంశీ, సురేశ్, శ్రీను, రాజేశ్, ప్రశాంత్, నవీన్, నరేశ్, రామకృష్ణ, దిలీప్, అజయ్ పాల్గొన్నారు.

• కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

రామగుండం: గోదావరిఖని మార్కండేయకాలనీ శివారు సర్వే నెం.677లో కోట్లాది విలువ చేసే భూములను కబ్జాచేసి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని బీజేపీ శ్రేణులు డిమాండ్ చేశారు. రామగుండం తహసీల్దార్ శ్రీపాద ఈశ్వర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. పార్టీ ప్రతినిధులు పిడుగు కృష్ణ, జక్కుల నరహరి, వీరేశం, మహేశ్, రాజ్‌కుమార్, తోట రవి ఉన్నారు.

• అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

రామగిరి: అంగన్‌వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. మండలంలోని సెంటినరికాలనీ సీఐటీయూ కార్యాలయంలో శనివారం అంగన్‌వాడీ యూనియన్ జిల్లా 4వ మహాసభలకు హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 15 నుంచి దశలవారీగా పోరాటాలు చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షురాలు వనజరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా ఉపాధ్యక్షుడు డి.కొమురయ్య, మండల కన్వీనర్ ఈ.కుమార్, వెంకటేశ్వర్లు, హేమలత, ఉమారాణి, శోభ ,శ్యామల, కనకలక్ష్మి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలోని వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సెంటినరికాలనీ స్టేడియంలో ఏపీఏ ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య సింగరేణి ఉద్యోగులకు కబడ్డీ పోటీలు ప్రారంభించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, శర్వాన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీవైపీఎం వి.సునీల్‌ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య పాల్గొన్నారు.

అర్హులైన మహిళల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి: 2025–26కు గాను రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డ్, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జతచేసి రామగుండం–3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో సెప్టెంబర్ 20లోపు అందజేయాలని సూచించారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు

రామగిరి: మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోవడం లేదని ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ ఆరోపించారు. మండలంలోని సెంటినరికాలనీలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి సంస్థలో ఎప్పుడూ లేనివిధంగా రాజకీయ జోక్యం పెరగడంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఏఐటీయూసీ ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్ ఆరోపించారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. పలు అంశాలపై సింగరేణి గుర్తింపు సంఘంతో చేసుకున్న ఒప్పందాలను సింగరేణి అమలు చేయకపోవడంతో పాటు కనీసం స్పందించపోవడాన్ని నిరసిస్తూ స్ట్రక్చర్ సమావేశాన్ని ఏఐటీయూసీ బహిష్కరించినట్లు తెలిపారు. ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాశ్, కార్యదర్శి రాజారత్నం, అన్నారావు, మహేందర్, బుర్ర తిరుపతి, సత్యనారాయణ, శంకర్, పోచన్న, లింగమూర్తి, మహేందర్, మల్లేశ్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

జీడీకే–1వ గని పిట్ సెక్రటరీగా మురళీకృష్ణ

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా జీడీకే–1వ గని టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీగా కానుగంటి మురళీకృష్ణను నియమించారు. యూనియన్ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మురళీకృష్ణను ఎంపిక చేశారు. నాయకులు పర్లపల్లి రవి, వడ్డెపల్లి శంకర్, చెల్పూరి సతీశ్, వాసర్ల జోసెఫ్ ఉన్నారు.

హెచ్‌ఎంఎస్‌ను విమర్శించే అర్హత ఐఎన్‌టీయూసీకి లేదు

యైటింక్లయిన్‌కాలనీ: హెచ్‌ఎంఎస్ యూనియన్‌ను, రియాజ్ అహ్మద్‌ను విమర్శించే అర్హత ఐఎన్‌టీయూసీ నాయకులకు లేదని హెచ్‌ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గోసిక అశోక్, కేంద్ర కార్యదర్శి ఖాజీ మహ్మద్ ఇస్మాయిల్ నిజామీ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్‌ఎంఎస్ యూనియన్‌తో కలిసి పనిచేయడాన్ని ఐఎన్‌టీయూసీ సంఘం జీర్ణించుకోవడంలేదన్నారు.

కార్మికుల సంక్షేమం టీబీజీకేఎస్‌తోనే సాధ్యం

రామగిరి: సింగరేణిలో కార్మికుల సంక్షేమంతో పాటు కంపెనీ పురోభివృద్ధి టీబీజీకేఎస్‌తోనే సాధ్యమని ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య అన్నారు. ఓసీపీ–2లో శనివారం నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను మేనేజర్ రామరావు, వెల్ఫేర్ ఆఫీసర్ ప్రీతికి పరిచయం చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు ఓసీపీ–2 నూతన పిట్ కమిటీని శనివారం ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ప్రకటించారు. పిట్ సెక్రటరీగా వేముల రవిశంకర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా వీరగోని సంతోష్, బేస్ వర్క్‌షాప్ పిట్ సెక్రటరీగా చిప్ప సురేశ్, రిలే ఏ, బీ, సీ ఇన్‌చార్జిలుగా బర్ల సుధాకర్, పోయిల భూమయ్య, సామల రాజును నియమించారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంపత్‌రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్‌రావు, గట్టు శ్రీనివాస్, శ్రీకాంత్‌రావు, డివిజన్ కమిటీ నాయకులు సుద్దాల తిరుపతి, గండి శ్రీనివాస్, దాసరి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందాలు పరిష్కరించేదాకా పోరుబాట



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: చేసుకున్న ఒప్పందాలను పరిష్కరించేదాకా యాజమాన్యంపై పోరుబాట కొనసాగిస్తామని ఏఐటీయూసీ కేంద్ర ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాజమాన్యం మొండికేస్తే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెకు పిలుపునిస్తామన్నారు. ఇప్పటివరకు రెండుసార్లు డైరెక్టర్(పా) స్థాయి, ఒకసారి సీఎండీ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని, అందులో కొన్ని సమస్యల్ని పరిష్కరించేందుకు అంగీకరించినా ఇంతవరకు సర్క్యులర్ జారీ చేయలేదన్నారు. నాయకులు పోషం, ప్రభుదాస్, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్, మల్లయ్య, ప్రకాశ్, నేరెళ్ల సదయ్య, సమ్మిరెడ్డి, చెప్యాల మహేందర్‌రావు పాల్గొన్నారు.